భూములమ్మే అధికారం ప్రభుత్వాలకు లేదు

- కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: సీఎం కేసీఆర్ ప్రభుత్వ భూములను అమ్మాలని తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ వచ్చాక టీఆర్ఎస్ పెద్దలే రియల్ ఎస్టేట్ వ్యాపారులుగా మారి ప్రభుత్వ భూములు కొల్లగొడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. కాంగ్రెస్ హయాంలో కూడా భూము లను అమ్మాలని నిర్ణయిస్తే.. సొంత పార్టీ నేతలే అడ్డుకున్నారని ఆయన గుర్తు చేశారు. సోమవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లా డారు. భూములను అమ్మే అధికారం ప్రభుత్వాలకు లేదని, ఇది మీ అయ్య జాగీర్ కాదని ఆయన హెచ్చరిం చారు. ఈటల రాజేందర్‌కు జరిగిన పరిస్థితి మిగతా మంత్రులకి వస్తుం దన్నారు. ఏ ప్రభుత్వమైన రైతుల వద్ద భూములు తీసుకున్నాక ఐదేళ్లలో తీసుకున్న అవసరానికి విని యో గించకుంటే తిరిగి రైతులకే ఇవ్వాల్సి ఉంటుందనే విషయాన్ని తెలుసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

కాప్రికార్న్ సిస్టమ్స్ గ్లోబల్ సొల్యూషన్స్ లిమిటెడ్
CIN: L52510AP1985PLC043347
నమోదిత కార్యాలయం: ప్లాట్ నెం.400, జం.నెం.8-2-293/82ఎ/400, రోడ్డు నెం.22ఎ, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033. ఫోన్: 040-23547889, ఫ్యాక్స్: 040-23547889 వెబ్: www.capricornsys-global.com ఇ-మెయిల్: complianceofficer@capricorn-sys-global.com

ప్రకటన

సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33నకు అనుగుణంగా ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా కంపెనీ యొక్క డైరెక్టర్ల బోర్డు సర్వసభ్య సమావేశం 31 మార్చి, 2021తో ముగిసిన 4వ త్రైమాసికం మరియు ఆర్థిక సంవత్సరం కొరకు మార్చుదేయని అభిప్రాయంతో ఆడిట్ రిపోర్ట్ మరియు ఆడిట్ చేసిన ఆర్థిక ఫలితాలు ఇతర విషయాలతో పాటు పరిశీలించుటకు, డీనుట్టుకు మరియు ఆమోదించుటకు శుక్రవారం 25 జూన్ 2021న ఉ.గం.11.00 లకు కంపెనీ యొక్క సమోదిత కార్యాలయం వద్ద జరుగనున్నది.

బోర్డు ఉత్తర్వుల మేరకు
సం/-
ఎస్. మహ్మద్ రావు
ప్రదేశం: హైదరాబాద్ మేనేజింగ్ డైరెక్టర్
తేది : 14-06-2021 డిఐఎన్: 00109433

PHOTON CAPITAL ADVISORS LTD.
(CIN: L65910TG1983PLC004368)
Regd. Office: Plot # 90-A, Rd # 9, Jubilee Hills, Hyderabad - 500 033, Telangana, India.
Tel/Fax No: +91 9951339995,
Website: http://www.pcalindia.com,
E-mail Id: info@pcalindia.com

NOTICE

Notice is hereby given that a meeting of the Board of directors of the Company will be held on Tuesday, the 29th June, 2021 at 03:00 p.m. at the registered office of the Company situated at # Plot No.90-A, Road No.9, Jubilee Hills, Hyderabad - 500 033, Telangana, India to consider and approve inter alia the audited standalone and consolidated financial statements of the Company for the quarter and year ended 31.03.2021.

Further details are available at the website of the Company and stock exchange i.e www.bseindia.com

Sd/-
Sobharani Nandury
WholeTime Director

Place: Hyderabad Date: 11-06-2021

గోదావరి డ్రగ్స్ లిమిటెడ్
CIN : L24230TG1987PLC008016
నమోదిత కార్యాలయం : 1-8-303/34, ఎస్.పి.రోడ్డు,సికింద్రాబాద్, పిన్-500003

ప్రకటన

సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 47తో చదవబడే రెగ్యులేషన్ 29ని అనుసరించి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా 31.03.2021తో ముగిసిన త్రైమాసిక మరియు సంవత్సరం కొరకు కంపెనీ యొక్క ఆడిట్ చేసిన ఆర్థిక ఫలితాలను ఇతర విషయాలతో పరిశీలించు టకు మరియు ఆమోదించుటకు కంపెనీ యొక్క డైరెక్టర్ల బోర్డు సమావేశం బుధవారం, జూన్ 16, 2021న జరుగనున్నది.

సదరు సమాచారం కంపెనీ యొక్కవాటాలు జాబితాలో చేర్చబడిన స్టాక్‌ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ పైకూడా లభించును. www.bseindia.com

గోదావరి డ్రగ్స్ లిమిటెడ్ తరపున
సం/-
ప్రదేశం : సికింద్రాబాద్ రష్మీ అగర్వాల్
తేది :14.06.2021 కంపెనీ సెక్రటరీ

న్యూలాండ్ లేబొరేటరీస్ లిమిటెడ్ NEULAND
(సిఐఎన్ : ఎల్85195టి1984పిఎల్సి004393)
నమోదిత కార్యాలయం* : 115 అంతస్తు (5వ ఆఫీసు లెవల్), పార్క్ వ్యూ బిల్డింగ్ ప్లాట్ నెం.573ఎ-ఇ, రోడ్డు నెం.82, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033.
ir@neulandlabs.com, www.neulandlabs.com టెలిఫోన్: +91-40-67611600

37వ వార్షిక సర్వసభ్య సమావేశం మరియు ఇ-ఓటింగ్ సమాచారం యొక్క ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా కంపెనీ యొక్క 37వ వార్షిక సర్వసభ్య సమావేశం("AGM") బుధవారం జులై 07, 2021న ఉ॥10.30 గం॥లకు (ఐఎస్‌టి) ఎజిఎం యొక్క ప్రకటనలో తెలిపిన విధంగా వ్యాపారమును నిర్వర్తించుటకు సాధారణ ప్రదేశం వద్ద సభ్యులు ప్రత్యక్షంగా హాజరు కాకుండా సెక్యూరిటీస్ మరియు ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా చే జారీ చేయబడిన సర్క్యులర్ నెం. ఎస్ఇబిఐ/హెచ్ఓ/సిఎఫ్‌డి/సిఎండి1/సిఐఆర్ /పి/2020/79 తేది మే, 12, 2020 మరియు ఎస్ఇబిఐ/హెచ్ఓ/సిఎఫ్‌డి/సిఎండి2/సిఐఆర్ /పి/2021/11 తేది జనవరి 15, 2021 ("SEBI Circular" గా వ్యవహరించబడును) మరియు వరుసగా కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖచే జారీ చేయబడిన జనరల్ సర్క్యులర్ నెం.లు. 14/2020, 17/2020, 20/2020 మరియు 02/2021, తేది: ఏప్రిల్ 8, 2020, ఏప్రిల్ 13, 2020, మే 5, 2020 మరియు జనవరి 13, 2021 తో (అన్నింటినీ కలిపి "MCA Circulars" గా వ్యవహరించబడినది") తో చదువుకొనే సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 మరియు కంపెనీల చట్టం, 2013లో వర్తించు నిబంధనలు మరియు అందులో పొందుపర్చిన రూల్స్‌కు అనుగుణంగా వీడియో కాన్ఫరెన్సింగ్/ఇతర ఆడియో విజువల్ పద్ధతుల ("VC/OAVM") సదుపాయం ద్వారా జరుగుతుంది.

పైన తెలిపిన సర్క్యులర్లకు అనుగుణంగా ఆర్థిక సంవత్సరం 2020-21 కొరకు వార్షిక నివేదికతోపాటు AGM ప్రకటన యొక్క ఎలక్ట్రానిక్ ప్రతులు కంపెనీతో నమోదైన / అందుబాటులోగల ఇ-మెయిల్ ఐడిలుగల వాటాదారులందరికీ పంపించబడినవి. వాటాదారులకు నోటీసుల యొక్క ఇ-మెయిలింగ్ జూన్ 14, 2021న పూర్తి చేయబడినది. ఇది కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.neulandlabs.com పై కూడా అందుబాటులో ఉన్నది.

సమయానుసారము సవరించిన విధంగా సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 44 మరియు సవరించిన విధంగా కంపెనీల (యాజమాన్య మరియు పరిపాలన) రూల్స్ 2014 యొక్క రూల్ 20 తో చదువుకొనే కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్ 108 నకు అనుగుణంగా నోటీసులో తెలిపిన అన్ని తీర్మానములపై ఎలక్ట్రానిక్ పద్ధతుల ద్వారా వారి ఓటు వేయుటకు సభ్యులకు రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయమును కంపెనీ ఏర్పాటు చేస్తున్నది. రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓటు వేయని సభ్యుల కొరకు AGM యొక్క తేదీన సమావేశం సమయంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ సిస్టం ద్వారా ఇ-ఓటింగ్ కొరకు సదుపాయము అందుబాటులో ఉంటుంది. బోర్డు సక్రమంగా మరియు పారదర్శక పద్ధతిలో ఓటింగ్ నిర్వహించుట కొరకు పరిశీలకులుగా శ్రీ డి.హనుమంతరాజు లేదా అతని తరువున ఎం.ఎస్. షేక్ రజియా భాగస్వాములు మెస్సర్స్ డి.హనుమంతరాజు & కో ప్రాక్టిసింగ్ కంపెనీ సెక్రటరీలను నియమించినది.

గమనిక:

- అన్ని లావాదేవీలు రిమోట్ ఇ-ఓటింగ్ మరియు ఎజిఎం వద్ద ఎలక్ట్రానిక్ పద్ధతి ఓటింగ్ ద్వారా మాత్రమే నిర్వహించబడతాయి.
- ఎలక్ట్రానిక్ పద్ధతుల ద్వారా లేదా ఎజిఎం వద్ద ఓటు చేయుటకు అర్హతను నిర్ధారించుట కొరకు కటాఫ్ తేదీ బుధవారం, జూన్ 30, 2021 ("కటాఫ్ తేదీ"). కటాఫ్ తేదీ నాటికి డిపాజిటరీస్‌చే నిర్వహించబడు బెనిఫిషియరీ స్వంతదారుల రిజిష్టరులో లేదా సభ్యుల రిజిష్టరులో రికార్డు కాబడిన పేరుగల వ్యక్తి మాత్రమే రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయం పొందుటకు అదే విధంగా ఎలక్ట్రానిక్ పద్ధతుల ద్వారా ఎజిఎం సమయంలో ఓటు చేయుటకు అర్హతను కలిగి ఉంటారు.
- రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయము ఆదివారం, జులై 4, 2021న (భారత కాలమానం ప్రకారం ఉ.గం.9.00) నుండి www.evoting.nsdl.com వద్ద అందుబాటులో ఉంటుంది మరియు మంగళవారం జులై 6, 2021 (భారత కాలమానం ప్రకారం సా.గం.5.00) వద్ద ముగుస్తుంది. ఆ తరువాత పోర్టల్ నిలిపివేయబడుతుంది.
- ఇ-మెయిల్ ద్వారా పంపిన నోటీసు తరువాత కంపెనీ సభ్యులైన వారు మరియు కంపెనీ వాటాలు పొందిన వారు, భౌతిక రూపంలో వాటాలు కలిగిన ఏ వ్యక్తి మరియు నాన్ ఇండివిడ్యువల్ వాటాదారులు మరియు కటాఫ్ తేదీ నాటికి వాటాలు కలిగిన వారు evoting@nsdl.co.in లేదా జారీచేయు వారు / ఆర్‌టిఎ వారికి అభ్యర్థన పంపుట ద్వారా లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ పొందగలరు. అయితే రిమోట్ ఇ-ఓటింగ్ కొరకు ఎన్ఎస్‌డిఎల్ వారితో ఇప్పటికే మీరు నమోదు కాబడిన మీ ఓటు వేయుట కొరకు మీరు ప్రస్తుతమున్న యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్ ఉపయోగించగలరు. ఒకవేళ మీ పాస్‌వర్డ్ మరచిపోయిన ఎడల "ఫర్‌గాట్ యూజర్ డిటెయిల్స్ / పాస్‌వర్డ్" ఉపయోగించుట ద్వారా మీ పాస్‌వర్డ్ తిరిగి ఏర్పాటు చేసుకొనగలరు లేదా భౌతిక ఉపయోగదారు "ఫిజికల్ యూజర్ రీసెట్ పాస్‌వర్డ్" www.evoting.nsdl.com పై ఆప్షన్ లభిస్తుంది. లేదా టోల్ ఫ్రీ నెం. 1800 1020 990 మరియు 1800 22 44 30 నకు కాల్ చేయగలరు. డిమాట్ రూపంలో సెక్యూరిటీలు కలిగిన ఇండివిడ్యువల్ వాటాదారుల విషయంలో కంపెనీ వాటాలు పొందిన వారు మరియు నోటీసు పంపిన తరువాత కంపెనీ సభ్యులయిన వారు మరియు కటాఫ్ తేదీ నాటికి వాటాలు కలిగిన వారు "యాక్సెస్ టు ఎన్ఎస్‌డిఎల్ ఇ-ఓటింగ్ సిస్టం" క్రింద ఎజిఎం నోటీసులో పేర్కొన్న విధానాలు అనుసరించగలరు.
- ఎలక్ట్రానిక్ ఓటింగ్ సిస్టం ద్వారా ఇ-ఓటింగ్ కొరకు సదుపాయము రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓటు వేయని సభ్యుల కొరకు ఎజిఎం తేదీన సమావేశం సమయంలో కూడా అందుబాటులో ఉంటుంది.
- ఎజిఎంకు ముందు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓట్లను వేసిన సభ్యులు సమావేశమునకు హాజరు కావచ్చును. కానీ ఎజిఎం సమయంలో తిరిగి వారి ఓటును వేయుటకు అర్హత కలిగిఉండరు.

37వ ఎజిఎం యొక్క ప్రకటన మరియు ఆర్థిక సంవత్సరం 2020-21 కొరకు వార్షిక నివేదిక కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.neulandlabs.com, ఎన్ఎస్‌డిఎల్ యొక్క వెబ్‌సైట్ అనగా www.evoting.nsdl.com అదే విధంగా స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల యొక్క వెబ్‌సైట్లు అనగా వరుసగా www.bseindia.com మరియు www.nseindia.com వద్ద బిఎస్ఇ లిమిటెడ్ మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్లపై కూడా అందుబాటులో ఉంటుందని సభ్యులు గమనించవలెను.

ఎజిఎం సమయంలో లేదా అంతకన్నా ముందు సహాయం అవసరమైన సభ్యులు evoting@nsdl.co.in లేదా టోల్ ఫ్రీ నెం. 1800-1020-990 మరియు 1800-224-430 లేదా శ్రీమతి సరితా మోతె (అసిస్టెంట్ మేనేజర్) - ఎన్ఎస్‌డిఎల్ evoting@nsdl.co.in వద్ద సంప్రదించగలరు.

న్యూలాండ్ లేబొరేటరీస్ లిమిటెడ్ తరపున
సం/-
ప్రదేశం : హైదరాబాద్ శారద బమిడిపాటి
తేది : జూన్ 14, 2021 కంపెనీ సెక్రటరీ

*జూన్ 11, 2021 నుండి వర్తింపుతో సనాలి ఇన్ఫో పార్క్, 'ఎ' బ్లాక్, గ్రౌండ్ ఫ్లోర్, 8-2-120/113, రోడ్డు నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034 నుండి 115వ అంతస్తు, (5వ ఆఫీసు లెవల్), పార్క్ వ్యూ బిల్డింగ్, ప్లాట్ నెం.573ఎ-ఇ, రోడ్డు నెం.82, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033 నకు సమోదిత కార్యాలయము మార్చబడినది.

ఆక్రమిత భూములెలా..!

- లెక్కలు సేకరిస్తున్న యంత్రాంగం
- 1,863 వివరాల సేకరణ
- 10,939 ఎకరాల గుర్తింపు
- విలువ రూ.5,344 కోట్లకు పైనే
- భూ పంపిణీపై తేలిన వాస్తవాలు
- పరిష్కార మార్గాలపై అన్వేషణ



హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూముల గుర్తింపునకు సర్కార్ డేగ కన్ను మోపింది. ఒకవైపు ఆక్రమిత నివాస స్థలాల క్రమ బద్ధీకరణకు సర్కార్ అనుమతించినా గత కాలపు నిర్లక్ష్యం ఇంకా తొలగడం లేదు. తవ్వినకొద్దీ రికార్డుల్లో అక్రమాలు, పెద్దల భూ ఆక్రమణలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. దీంతో మొత్తం ప్రక్రియపైనే అను మానాలు వ్యక్తమవుతున్నాయి. రెవెన్యూ రికార్డులనే కాదు... మొత్తం లెక్కలను క్షేత్ర స్థాయిలో పరిశీలించా లని సర్కార్ యోచిస్తోంది. ప్రత్యేకంగా చాపకింద నీరులా టాస్క్‌ఫోర్స్ వివరాలు సేకరిస్తోంది. ఇప్పటి వరకు 1863 భూమి వివరాలతో కూడిన అతి ముఖ్య మైన 10,939 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించి నట్లు ప్రాథమికంగా తేలింది. ఈ భూములు తాజా మార్కెట్ విలువ ప్రకారమే రూ.5,344 కోట్లుగా లెక్కతేల్చారు.

దీంతో మొత్తం తెలంగాణ రాష్ట్రంలో అన్యాక్రాంతమైన విలువైన ప్రభుత్వ భూములు గుర్తించాలని యంత్రాంగం నిర్ణయించింది. ఈ దిశలో ప్రభుత్వ భూములు ఏఏ అవసరాలకు ఎప్పుడెప్పుడు... ఎవరెవరికి... ఎంతెంత కేటాయించారనే వివరాలు క్షుణ్ణంగా సేకరిస్తున్నారు. సేకరించిన లెక్కల ఆధా రంగా వాటిని ప్రభుత్వ రికార్డులతో పోల్చి చూస్తున్నా రు. ఈ నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్ల నుంచి రెవె న్యూ శాఖ వివరాలు తెప్పించుకొంది. దీంతో ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ భూములు ఎవరికి కేటాయిం చారు. ఎంత మొత్తంలో ప్రయోజనం దక్కింది అనే వివరాలు మొత్తం తేటతెల్లం కానున్నాయి.

6 దశల్లో సాగిన భూ పంపిణీ

దశ	సంవత్సరం	భూ విస్తీర్ణం	లబ్ధిదారుల సంఖ్య
1	26.01.2005	50846	39104
2	21.08.2005	55372	48442
3	19.11.2006	34269	26751
4	4.01.2008	46895	26751
5	14.04.2010	29890	20978
6	31.11.2012	21208	14833
మొత్తం		238479	183058

ఉమ్మడి రాష్ట్రంలో చివరి విడత

7వ దశలో 2013-14 సంవత్సరంలో మరోదఫా జరిగిన భూసేకరణ కార్యక్రమం ద్వారా నిరుపేదలకు సేద్య యోగ్యమైన భూమిని పంపిణీ చేసే కార్యక్రమాన్ని డిసెంబర్ 6, 2013న అప్పటి సీఎం ప్రారంభించారు. ఇందుకోసం ప్రత్యేకంగా 24,824 ఎకరాల ప్రభుత్వ భూమిని సిద్ధం చేసినట్లు అధికారులు గుర్తించారు. దీనిద్వారా 15,957 మంది లబ్ధిదారులకు ప్రయోజనం కలుగుతుందని అప్పట్లో అంచనా వేశారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు చేపట్టిన చర్యలపై సేకరించిన సమాచారం ఆధారంగా ముందస్తు చర్యలకు ఉపక్రమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా జిల్లాలవారీ ప్రగతి నివేదికలను సేకరించారు. 1863 భూమి వివరాలతో కూడిన అతి ముఖ్యమైన 10,939 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించినట్లు అందులో తేలింది. దీని విలువ మార్కెట్ విలువ ప్రకారం రూ.5,344 కోట్లుగా లెక్కతేల్చారు. 25 కేసుల పరిష్కారం ద్వారా 3,520 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నట్లు ప్రభుత్వం ఇప్పటివరకు గుర్తించింది. హైదరాబాద్‌లో షరతులను ఉల్లంఘించిన కేసుల్లో 29ఎకరాలు, నల్గొండ జిల్లాలో రూ.35 కోట్ల విలువైన 1,818 ఎకరాల భూమిని తాజాగా స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు నివేదించారు.

కులాలు	ఎకరాలలో	లబ్ధిదారుల సంఖ్య
ఎస్‌సీ	2,926	3,257
ఎస్టీలు	16,873	8,306
బీసీలు	4,233	3,904
మైనార్టీలు	85	61
ఇతరులు	508	429
మొత్తం	24,624	15,957

సీజేఐని మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి సత్యవతి రాథోడ్

హైదరాబాద్, ఆంధ్రప్రభ :సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియామకమై హైదరాబాద్‌కు వచ్చిన జస్టిస్ ఎన్వీ రమణను రాష్ట్ర గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. సీజేఐ నేతృత్వంలో భారత న్యాయ వ్యవస్థలో మంచి మార్పులు వస్తాయని మంత్రి సత్యవతి అభిప్రాయపడ్డారు.

తెలంగాణ ప్రభుత్వము
తూంకుంట పురపాలక సంఘ కార్యాలయము, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
ఎన్ఐటి నెం.ఇ1/3వ/టిఎంసి/2021-22
వివరణ: తూంకుంట పురపాలక సంఘంలో వివిధ ప్రదేశాల వద్ద బి.టి. స్క్రాచ్ పనులు. అంచనా మొత్తం (రూ.లక్షలలో): 38.00 లక్షలు. బిడ్ స్వీకరించుట ప్రారంభ తేదీ / చివరి తేదీ & సమయం: డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 15.06.2021న 11.00 గం.లు. బిడ్ స్వీకరించుటకు చివరి తేదీ & సమయం: 20.06.2021న 05.30 వద్ద. అధికారి పేరు & చిరునామా: ఫోన్ నెం.: కమిషనర్, ఫోన్ నెం.7995307809. తదుపరి వివరాలకు తూంకుంట పురపాలక సంఘం కార్యాలయములో సంప్రదించగలరు. సం/- కమిషనర్, తూంకుంట పురపాలక సంఘం.
Ro.No.12802-PP/CL/Advt/1/2021-22, Dt: 14.06.2021

రాయగడ చంపా రెయిల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్
(కార్పొరేట్ ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ క్రింద)
అనర్హత వ్యక్తీకరణ సమర్పించుట కొరకు సమయం పొడిగింపు

ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంకు రప్సీ కోడ్ 2016 యొక్క సెక్షన్ 25 (2) (హెచ్) యొక్క నిబంధనల మేరకు రాయగడ చంపా రెయిల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ ("ఆర్‌సిఆర్‌ఐపిఎల్") వారి విషయంలో రిజల్యూషన్ ప్లాన్స్ సమర్పించుట కొరకు ప్రాస్పెక్టివ్ రిజల్యూషన్ దరఖాస్తుదారుల నుండి "అనర్హత వ్యక్తీకరణ" (ఇఓఐ) ఆహ్వానించుట కొరకు ప్రకటన 17 మార్చి, 2021న, 9 ఏప్రిల్ 2021న, 24 ఏప్రిల్ 2021న మరియు 31 మే, 2021న ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్" మరియు ఇతర ప్రాంతీయ వార్తాపత్రికలలో ప్రచురించబడినది.

ప్రాస్పెక్టివ్ రిజల్యూషన్ దరఖాస్తుదారుల నుండి ఇఓఐలు స్వీకరించుటకు చివరి తేది **24 జూన్ 2021న సా.6.00 గం.లు ఐఎస్‌టి** వరకు పొడిగించబడినది.

అప్‌డేట్ చేయబడిన ఫారం-జి మరియు "ఇఓఐ ప్రాసెస్ డాక్యుమెంట్" కంపెనీ వెబ్‌సైట్ [http://www.ksk.co.in/RCRIPL]లో అప్‌లోడ్ చేయబడినది.

ఏదేని సందేహ నివృత్తి లేదా తదుపరి సమాచారం కొరకు దయచేసి cirp.rcripl@gmail.com న వ్రాయగలరు.

సం/- **సుమిత్ బినాని**
రాయగడ చంపా రెయిల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క రిజల్యూషన్ ప్రొఫెషనల్
రిజిస్ట్రేషన్ నెం. **IBBI/IPA-001/IP-N00005/2016-17/10025**
తేది: 14/06/2021 4వ అంతస్తు, రూం నెం.6, కామర్స్ హౌస్
ప్రదేశము: కోల్‌కత్తా 2ఎ, గణేష్ చంద్ర అవెన్యూ, కోల్‌కత్తా-700 013

కొత్త రేషన్ కార్డుల జారీపై 10 రోజుల్లో నివేదిక

- మంత్రి గంగుల కమలాకర్ నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం భేటీ

హైదరాబాద్, ఆంధ్రప్రభ : రేషన్ కార్డుల జారీ, డీలర్ల కమీషన్, రేషన్ షాపుల పెంపుపై సీఎం ఆదేశాలతో నియమించిన కేబినెట్ సబ్ కమిటీ సోమవారం బీఆర్కే భవన్‌లో సమావేశమైంది. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఆధ్యక్షతన నిర్వహించిన కేబినెట్ సమావేశంలో సబ్ కమిటీ సభ్యులు మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, హరీష్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితారెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్, సివిల్ సప్లయీస్ కమిషనర్ అనిల్ కుమార్ ఇతర ఉన్నతాధి కారులు పాల్గొన్నారు. కేబినెట్‌లో నిర్ణయించిన విధంగా నూ తన రేషన్ కార్డుల జారీ, రేషన్ డీలర్ల కమీషన్ పెంపు, రేషన్ షాపుల ఖాళీల భర్తీ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించి ప్రతి పాద నలు ముఖ్యమంత్రి ఆమోదానికి పంపిం దని మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. 4లక్షల 97 వేల 389 అప్లికే ేషన్ల ద్వారా 14లక్షల 21వేల 827 యూనిట్లు వివిధ దశల్లో పెండింగ్‌లో ఉన్నాయని వీటి జారీ ప్రక్రియలో భా గంగా వెరిఫికేషన్‌ని ప్రారంభించి పదిరోజుల్లో పూర్తి చేసి నివేదికను సీఎం కేసీఆర్‌కి సమర్పించాలని నిర్ణయించామన్నారు. రేషన్ కార్డులో మార్పులు చేర్పులు, రేషన్ కార్డ్‌లో పేర్ల చేర్పులు, తీసివేతలపై కూడా సబ్ కమిటీ చర్చిందని వీటన్నింటిపై త్వరలోనే సీఎంకి నివేదిక ఇస్తామన్నారు. డీలర్లకు కమీషన్ పెంచాలని ఎప్పటి నుండో కోరుతున్నారని దీనిపై వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న టారీఫ్‌లను పరిశీలించి సీఎంకు నివేదిక సమర్పిస్తామన్నారు. దీంతో పాటు స్మార్ట్ రేషన్ కార్డ్‌లు ఇచ్చే అంశం, రాష్ట్రంలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న 1,454 రేషన్ షాపులకు తోడు కొత్త కార్డుల జారీతో ఏర్పడే ఖాళీలపై సమగ్ర నివేదికను త్వరలోనే ముఖ్యమంత్రికి సమర్పించి తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

రాష్ట్రంలోని పలు రకాల కార్డులు..

కేంద్ర (ఎన్ఎఫ్ఎస్ఏ) పథకం కింద 53.56 లక్షల కార్డులు 1 కోటి 91 లక్షల 69వేల 600 లబ్దిదారులు. రాష్ట్ర పథకంలో 33.85 లక్షల కార్డులు, 87 లక్షల 54 వేల లబ్దిదారులు. మొత్తం 87.41 లక్షల కార్డులు, 2 కోట్ల, 79 లక్షల 23 వేల లబ్దిదారులు ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్నారు.

ఏపీకి రూ.3,183 కోట్లు మంజూరు

జల్ జీవన్ మిషన్ కింద ఇంటింటికీ మంచినీటిని అందించే లక్ష్యం

నాలుగు రెట్లు పెరిగిన కేటాయింపులు

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : ప్రతి ఇంటికీ పైపుల ద్వారా సురక్షిత తాగునీటిని అందించే పథకం జల్ జీవన్ మిషన్ కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రం రూ. 3,183 కోట్లు మంజూరు చేసింది. 2020-21లో మంజూరు చేసిన మొత్తం రూ .790.48 కోట్లు కాగా, 2021-22 సంవత్సరం కోసం కేటాయింపులను కేంద్రం 4 రెట్లు పెంచింది. 2024 మార్చి నాటికి ప్రతి గ్రామీణ నివాసానికి కుళాయి ద్వారా సురక్షిత నీటి సరఫరా కోసం రాష్ట్రానికి పూర్తి సహాయం అందిస్తామని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తెలిపారు. 2019లో కార్యక్రమాన్ని ప్రారంభించే సమయానికి దేశంలోని మొత్తం 19.20 కోట్ల గ్రామీణ గృహాలలో కేవలం 3.23 కోట్లు (17శాతం) మాత్రమే కుళాయి నీటి సరఫరా కలిగి ఉన్నాయి. గత 21 నెలల్లో కరోనా మహమ్మారి, లాక్‌డౌన్ వంటి అవాంతరాలున్న ప్పటికీ, జల్ జీవన్ మిషన్ పథకం వేగంగా అమలైంది. తద్వారా 4.29 కోట్ల గృహాలకు పైప్ లైన్ కనెక్షన్లు అందాయి. కవరేజ్ 22శాతం పెరగడంతో ప్రస్తుతం దేశవ్యాప్తంగా 7.52 కోట్ల (39.22శాతం) గ్రామీణ కుటుంబాలు పంపు నీటి సరఫరాను పొంద గల్గుతున్నాయి. గోవా, తెలంగాణ, అండమాన్, నికోబార్ దీవులు, పుదుచ్చేరి గ్రామీణ ప్రాంతాలు 100శాతం పైప్ లైన్ కనెక్షన్ సాధించి, 'హర్ ఘర్ జల్' నినాదాన్ని నిజం చేశాయి. ప్రస్తుతం దేశంలోని 62 జిల్లాల్లో మరియు 92 వేలకు పైగా గ్రామాలలో ప్రతి ఇంటికి పంపు నీటి సరఫరా ఉందనికేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌లో 18,650 గ్రామాల్లోని మొత్తం 95.66 లక్షల గృహాల్లో 46.89 లక్షల గృహాలకు (49.02శాతం) కుళాయి నీటి కనెక్షన్లు ఉన్నాయి. 15 ఆగస్టు 2019న జల్ జీవన్ మిషన్ ప్రారంభించిన సమయంలో రాష్ట్రంలో 30.74 లక్షల (32.14శాతం) గృహాలకు పంపు నీటి సరఫరా ఉంది. 21 నెలల్లో రాష్ట్రంలో అదనంగా మరో 16.14 లక్షల (16.88శాతం) గృహాలకు పంపు నీటి కనెక్షన్లు అందించారు. ఇది జాతీయ సగటు 22శాతం